
సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు వంటివి !

# చార్వాక కేలండర్

చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 503. ✆ 9290619550

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !



చార్వాక శకం : 5025 | బూటకపు శకం : 2025

## మాతృభాష

పరిపరి విధముల వెదకిన
సరిగానము తెలుగుభాష సాటికి సమమై
మిరియపు గింజకు సమమౌ
సరియౌషధ గుణము కలదె సకల జగమునన్ !

అన్య భాషలోని యంతరంగము తోటి
నీదు భాష పోల్చి నిజము నెఱుగు
మనదు భాష మనకు మరుమల్లెగా దోచు
మాతృభాష మనకు మార్గదర్శి

– కవిశ్రీ

ప్రచురణ :
**చార్వాకాశ్రమం**

నాస్తిక సమాజం
చార్వాక ఆశ్రమం
ప్రశ్నతోనె నరుడు పరిణామమొందెను

నిర్వహణ :
**నాస్తిక సమాజం**

"ఏల, ఎప్పు, డెవ్వ" డిత్యాది ప్రశ్నలే
పశువు నుండి వేఱుపరచె నరుని :
ప్రశ్నతోనె నరుడు పరిణామ మందెరా !
నవయుగాల బాట నార్ల మాట

## నాస్తిక సమాజం

* నాస్తికులు దోపిడీవర్గంలోనూ వున్నారు. వారు కేవలం నాస్తికులు. అలాంటి నాస్తికుల వల్ల ఏ ప్రయోజనమూ పీడిత ప్రజలకు కలగదు. నాస్తికత అనేది దోపిడీ మూలాలను తెలుసుకునేదిగా, దోపిడీవర్గ కుతంత్రాలను కనుగొనేదిగా, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడేదిగా వుండాలి. దోపిడీ నుండి కష్టజీవుల విముక్తి కోసం జరిగే కృషికి నాస్తికవాదాన్ని తోడుచేసి, ఈ దోపిడీ సమాజాన్ని కూల్చడానికి రామకృష్ణగారు 'నాస్తికసమాజాన్ని' స్థాపించారు.
* కుల, మత వర్గ భేదాలు లేని సమసమాజ నిర్మాణమే నాస్తిక సమాజ లక్ష్యం. ఈ లక్ష్యసాధనకై చేసిన కొన్ని కార్యక్రమాల వివరాలు :
* 1977వ సంవత్సరంలో జాతీయ నాస్తిక మహాసభలను మూడు రోజుల పాటు చార్వాక విద్యాపీఠంలో నిర్వహణ. దీనికి ఏ.టి. కోవూరుగారు ముఖ్యఅతిథిగా వచ్చారు.
* జిల్లెళ్లమూడి అమ్మ, సత్యసాయిబాబా, ముమ్మిడివరం బాలయోగి, నంబూరు దగ్గరున్న కాళీకృష్ణ, బాలసాయిబాబా మొదలగు వారి మాయాజాలాన్ని పటాపంచలు చేస్తూ కరపత్రాలు వేయటం సభలు నిర్వహించడం.
* విజయవాడకు సత్యసాయిబాబా వచ్చినపుడు మిగతా ప్రజాసంఘాలతో కలసి నిరసన ప్రదర్శన.
* తెలంగాణ ప్రాంతంలో నేటికీ కొనసాగుతున్న బాణామతి, చేతబడి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా 15 రోజుల క్యాంపెయిన్.
* కొండమొదలు ప్రాంతంలో ప్రజలలో వున్న మూఢనమ్మకాలను పోగొట్టటానికి రెండు నెలలపాటు మ్యాజిక్‌షోలు, సభలు నిర్వహించడం.
* తిరుపతిని వాటికన్ సిటీగా మార్చాలన్న ప్రభుత్వ ఆలోచనలను వ్యతిరేకిస్తూ సభలు, ఆందోళనా కార్యక్రమాల నిర్వహణ.
* ప్రముఖ భౌతికవాది "ప్రేమానంద్"తో కలిసి రాష్ట్ర వ్యాపితంగా అనేక ఇంద్రజాల ప్రదర్శనలు.
* 'రామ రథయాత్ర'కు సవాలుగా రాముడి ఖడ్గానికి బలయ్యాడని చెప్పబడుతున్న 'శూద్ర శంబుకుని రథయాత్ర' నిర్వహణ.
* ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణంలో భాగంగా 1992 సంవత్సరం నుండి 'నాస్తికమేళా' నిర్వహణ.
* అణువిద్యుత్ కేంద్రాలకు వ్యతిరేకంగా కార్యక్రమాల నిర్వహణ.
* కుల నిర్మూలనలో భాగంగా వందలాది, కులాంతర, మతాంతర వివాహాల నిర్వహణ.
* విగ్రహాలు పాలు తాగడం, విగ్రహాల నుండి విభూది రావడంపై శాస్త్రీయ వివరణ ఇచ్చి ప్రజలను చైతన్యపరచడం.
* పౌర, ప్రజాస్వామిక, మహిళా హక్కుల పరిరక్షణ ఉద్యమాలతో కలసి అనేక కార్యక్రమాల నిర్వహణ.
* పుట్టపర్తి సత్యసాయిబాబా మహిమలను సవాల్ చేస్తూ పుట్టపర్తిలో ధర్నా నిర్వహణ.

## చార్వాకాశ్రమం

* నాస్తిక శాస్త్రీయ భావజాలం విస్తృత ప్రజానీకంలోకి వెళ్ళేందుకై ఒక సాంస్కృతికోద్యమ కేంద్రం అవసరమని గుర్తించిన రామకృష్ణగారు, మూఢనమ్మకాలను, అశాస్త్రీయ భావాలను లేత మనసుల్లోకి ఎక్కించే దుష్ట సంప్రదాయానికి భిన్నంగా ప్రత్యామ్నాయ విద్యావిధానంగల పాఠశాలను ప్రారంభించాలన్న ఆలోచన, ఆశయానికి రూపకల్పన చేస్తూ 1973 సంవత్సరంలో 'ప్రగతి విద్యావనం' పేరుతో పాఠశాలను ప్రారంభించారు.
* ప్రాచీన భారత భౌతికవాదులైన చార్వాకులు, లోకాయతుల ఆలోచనాధారను మార్క్సిజంతో మేళవించి ప్రజానుకూలమైన సంస్కృతిని నిర్మించడానికి పునాదులు వేసే పాఠశాలను ఏర్పాటు చేశారు.
* దేశీయ తత్త్వశాస్త్రంలో భౌతికవాదంతో కూడిన చార్వాక దర్శనాన్ని సూచిస్తూ స్కూలు పేరును 'చార్వాక విద్యా పీఠం'గా మార్పు.
* ప్రశ్నించటం, తర్కించటం, మేధోవికాసానికి ఉపయోగపడే లక్షణాలను పిల్లల్లో ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో పాఠశాల కార్యక్రమాలు.
* మాతృభాషలోనే విద్యాబోధన సాగాల్సిన ఆవశ్యకతను గుర్తించి దానిని అమలు చేయడం.
* సమాజాన్ని, సమాజ పరిణామ క్రమాన్ని ప్రస్తుత పరిస్థితులను వాటి మూలాలను తెలియజెప్పి, పిల్లల్లో భౌతికవాద పునాదిని వేయటానికి కృషి.
* కులమతాలను అంతం చేసే వైపుగా, పీడనఅంతం చేసే వైపుగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించటం.
* మతప్రసక్తి, దైవప్రసక్తి లేని పాఠ్యగ్రంథాల ప్రచురణ.
* హోమియో, ఆయుర్వేదం, ఆక్యుపంక్చర్, అల్లోపతి, వైద్యశిబిరాలను గ్రామాలలో నిర్వహించి, భూత వైద్యులచేత మంత్రాలు పెట్టించుకోకూడదని ఆరోగ్యం పట్ల శాస్త్రీయ భావనను ప్రచారం.
* ఆశ్రమంలో సంస్కర్తల, ప్రగతిశీలవాదుల, ప్రాచీన భౌతికవాదుల విగ్రహాలు ఏర్పాటు.
* భగవద్గీతకు ప్రత్యామ్నాయంగా 'చార్వాకగీత' సంస్కృత శ్లోకాలలో రాసి, వ్యాఖ్యానంతో ఆడియో క్యాసెట్‌గా విడుదల.
* దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన కాలంలోనూ, అంతకు ముందు కూడా చార్వాకాశ్రమం ఎందరో దేశభక్తులకు ఆశ్రయమిచ్చింది.
* మార్క్సిజాన్ని నమ్మిన వివిధ సంఘాలకు సంబంధించిన కార్యకర్తలు, నాయకులు చార్వాకాశ్రమానికి సుపరిచితులే.
* చార్వాక విద్యాపీఠంలో నాస్తిక ప్రజాసాహిత్యం ముద్రణ కొరకు ముద్రణాలయము ఏర్పాటు చేశారు. లోకాయత ప్రచురణలు, చార్వాకాశ్రమ ప్రచురణల పేరుతో ప్రచారం.
* 'నాస్తికయుగం', 'నాస్తికత్వం', 'చార్వాకం', 'వాయిస్ ఆఫ్ చార్వాక' మొదలగు పత్రికల ప్రచురణ.
* 1982 సంవత్సరము నుండి చార్వాక కేలండర్ పేరుతో నాస్తిక కేలండర్ ముద్రణ.
* ప్రతి సం॥ నాస్తిక అధ్యయన తరగతుల నిర్వహణ.

## ఈ కేలండర్ గురించి

**శకాల సంగతి :**

ప్రస్తుతం క్రీస్తుశకం వాడుకలో వుంది. క్రీస్తు పుట్టినప్పటినుంచీ కాలాన్ని లెక్కించటం మొదలైందని అంటారు. క్రీస్తు జన్మే అబద్ధం, ఇది క్రైస్తవ మత ప్రచారకుల ఎత్తుగడ మాత్రమే. క్రీస్తు శకం ఒక్కటే కాకుండా ప్రపంచంలో చాలా శకాలు ప్రచారంలో వున్నాయి. అయితే ప్రపంచం మొత్తం మీద కాలం గుణించటం ఒకే మాదిరిగా వుండాలనే భావం రావటంతో యిష్టం వున్నా లేకపోయినా అన్ని దేశాలవాళ్ళు దీన్ని ఆమోదించటం జరుగుతోంది. కాకపోతే సోషలిస్టు దేశాలు కూడా దీన్ని పాటించటంలో అర్థం లేదు.

మన దేశంలోనే విక్రమార్క శకం, శాలివాహన శకం లాంటివి వున్నాయి.

**దీని సంగతి :**

క్రీస్తు జన్మ అబద్ధం కాబట్టి క్రీస్తు శకాన్ని బూటకపు శకంగా భావించటం జరిగింది. చార్వాక ఉద్యమం క్రీస్తు శకానికి ముందు దాదాపు 3000 సం॥రాల నుంచి వుందనే ప్రచారం వుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని చార్వాక శకాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. అంతకు ముందు జరిగిన ఘటనల్ని చా.పూ. అని లెక్కించుకొనవచ్చు. ఇది నా భావన మాత్రమే.

మొత్తం మీద సోషలిస్టు దేశాలైనా ఆలోచించి మతాన్ని వివిధ రంగాల్లో జొరనీయకుండా చేయటం కోసం ఏదైనా ముఖ్యఘట్టాన్ని ప్రమాణంగా తీసుకొని కాలం కొలవటం మొదలు పెడితే మంచిది. మతం పట్టు సడలుతుంది.

ఆదివారం గాక బుధవారం మొదటిరోజుగా తీసుకొన్నాను. ప్రస్తుతం మనం బుధవారాన్ని ఏ మతానికి వాడుకోవడటం లేదు. అందుకే దీంట్లో బుధవారానికి ప్రాధాన్యం యిచ్చాం.

ముఖ్యమైనవారి పుట్టుకలు, మరణాలు, తేదీలు యిచ్చాం. కొన్ని ముఖ్య ఘట్టాల్ని గ్రహించాం; కొన్ని రోజుల్ని పండుగ దినాలుగా ప్రకటించాం. భౌతికవాదులు తప్పకుండా వీటిని అమలు పరుస్తారని ఆశిస్తాం. లేకపోతే మన సంస్కృతికి రూపమే లేకుండా పోతుంది.

నెలల పేర్లు ఆయా కాలల్లో వుండే శీతోష్ణ పరిస్థితులను బట్టి పెడదామన్న తలంపు కలిగింది; కాని అది అంతగా అతుకుతున్నట్టు కనిపించలేదు.

కాగా ఆయా రంగాల్లో ప్రపంచంలో శ్రమించి, జీవితాల్ని అందుకై త్యాగం చేసిన త్యాగధనుల పేర్లు మంచిదని భావించి యిట్లా చేశాం. వీరేగాక చరిత్రలో యింకెంతోమంది త్యాగమూర్తులున్నారు. కాని యిక్కడ మనకు పన్నెండు నెలలే గదా వుంది. అందుకని పన్నెండుమందినే తీసుకోవలసివచ్చింది. వీరు మాత్రమే గొప్పవారనీ, తక్కినవారు తక్కువవారనీ తలంపరాదు.

ఇది కేవలం పంతం కోసం చేస్తున్న పనిగా తలంపక భౌతికవాద సంస్కృతి నిర్మాణానికి సోపానంగా పనికివస్తుందేమోనన్న తపనతో చేస్తున్న ప్రయత్నంగా భావించాలని మిత్రులకు మనవి చేస్తున్నా... **- బి. రామకృష్ణ**

*****

ఇది 5025 సం॥ర కేలండర్. గత కేలండర్లకు మిత్రుల నుంచి ఎంతో ఆదరణ, ప్రోత్సాహం లభించాయి. దీన్ని కూడా అట్లాగే ఆదరిస్తారని భావిస్తున్నాము.

ఈ కేలండర్‌లో ప్రచురించిన వ్యాసాన్ని ప్రజాసాహితి ప్రధాన సంపాదకులు కె. రవిబాబు గారు అందించారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**- చార్వాకాశ్రమం**

సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు వంటివి !

# చార్వాక కేలండర్



చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 503. ✆ 9290619550

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !



## ఆనాటి సనాతన ధర్మం – ఈనాడు పరమ అధర్మం

ఇటీవల సనాతనధర్మం గురించి చర్చిండానికి ఆస్కారం కల్గించినవారు రాజకీయ ప్రవేశం చేసిన ఇద్దరు సినీనటులు కావడం ఆశ్చర్యకరమైన విషయం. ఇద్దరూ వారివారి రాష్ట్రాలలో ఉపముఖ్యమంత్రి పదవుల్లో వున్నారు. సనాతనధర్మాన్ని ఒకరు వ్యతిరేకిస్తున్నారు. మరొకరు సమర్థిస్తున్నారు. దీని గురించి పత్రికలలోనూ, సామాజిక మాధ్యమాలలోనూ జరుగుతున్న చర్చలు పలు విశేషాలను సాధారణ పౌరులకు అందిస్తున్నాయి. తమిళనాడులో ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ ద్వారా ఉదయనిధి స్టాలిన్ శాసన సభ్యుడిగా 2021 మే లో ఎన్నికై, తమిళనాడు మంత్రి వర్గంలో యువజన సంక్షేమం, పేదరిక నిర్మూలన, గ్రామీణ ఋణాల సమస్య అనే శాఖలకు మంత్రిగా చేస్తూ, 2024లో ఉపముఖ్యమంత్రిగా, నియమితుడై పని చేస్తున్నారు. ఆయన తన తాత, పూర్వ ముఖ్యమంత్రి కరుణానిధి అడుగు జాడల్లో పెరియార్ రామసామి బోధనలను పాటిస్తూ ఆదర్శంగా జీవిస్తున్నాడు. 2023లో సెప్టెంబరు 2న, చెన్నైలో తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల అసోసియేషన్ సభలో సనాతన ధర్మం గురించి ప్రస్తావిస్తూ "దానిని వ్యతిరేకించడం కాదు, డెంగ్యూ దోమలను, మలేరియాను, కరోనాను తుదముట్టించినట్లుగా నిర్మూలించాలి" అన్నారు. అంతేకాదు. "సనాతన ధర్మాన్ని వ్రేళ్ళతో సహా పెకలించడమంటే మానవుల సమానత్వాన్ని సాధించడం. సనాతన ధర్మం వల్ల బాధలు పడుతున్న అణచబడ్డ, అట్టడుగున వున్న వారి పక్షాన వుంటాను" అని ప్రకటించారు.

గత దశాబ్దం నుంచీ అధికారంలో వున్న మితవాద సనాతన భారతీయ జనతా పార్టీ ఈ ప్రకటనతో ఉలిక్కిపడింది. గత పదేళ్ళుగా సమాజంలోని అన్ని రంగాలలో అభివృద్ధి నిరోధక భావాలను ప్రవేశబెడుతూ, ఆలోచనా పరంగా ప్రజలను తిరోగమనం వైపు మళ్ళిస్తున్న బి.జె.పి. మతతత్త్వ ప్రచారాన్నే తన ఎన్నికల విజయానికి వాడుకుంటూ వస్తోంది. ఉదయనిధి స్టాలిన్ ప్రసంగాన్ని ఉపయోగించుకుని హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టింది. అమిత్‌షా రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌లో 'పరివర్తన యాత్ర' ప్రారంభిస్తూ, "ఉదయనిధి, కార్తి (చిదంబరం కొడుకు) సనాతన ధర్మాన్ని అవమానించారు. సనాతన ధర్మాన్ని ఎంత వ్యతిరేకిస్తే అంత త్వరగా వారు రాజకీయ రంగంలో అదృశ్యమౌతారు" అన్నాడు. అయోధ్యలోని పరమహంస ఆచార్య ఒక ప్రకటన చేస్తూ ఉదయనిధి స్టాలిన్ తల నరికినవాడికి 10 కోట్లు డబ్బు ఇస్తానన్నాడు. ఉదయనిధి స్టాలిన్ తనపై వచ్చిన వ్యాఖ్యానాలకు సమాధానమిస్తూ "తాను చెప్పినవాటిలో తప్పేమీ లేదనీ, తాను ఆ రోజు ప్రసంగంలో మాట్లాడిన ప్రతీ మాటకు కట్టుబడి వుంటాననీ, ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన పని లేదనీ ప్రకటించాడు".

అది అలా వుంచితే సెప్టెంబరు 2024లో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, ఒకనాటి సినీనటుడు పవన్‌కళ్యాణ్, తిరుపతి దేవస్థానం ప్రసాదంగా అమ్మే లడ్డులో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలో నిజనిజాలు తేలకముందే, హిందూ మతానికి ఏదో అయిపోయిందనీ, దోష నివారణకు తాను ప్రాయశ్చిత్తంగా 11 రోజుల పాటు దీక్ష చేస్తానంటూ, బెజవాడ కనకదుర్గ ఆలయం మెట్లు కడిగి ప్రజల ముందు హిందూ పరిరక్షకునిగా ప్రచారం చేసుకున్నాడు. 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాడు. ప్రసాదంగా అమ్మే లడ్డూలో వాడే నేతిలో కల్తీ అయితే, హిందూ సనాతన ధర్మానికి ఏం చేటు కల్గిందో ఆయన వివరించలేదు. పైపెచ్చు సనాతన ధర్మ పరిరక్షణ కోసం 'నరసింహ వారాహి దళాన్ని' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దళాలు దేన్ని ఎలా రక్షిస్తాయో తెలియదు.

ఈ రెండు సంఘటనలూ ప్రజలలో సనాతన ధర్మం గురించి ఆలోచించేట్లు చేశాయి. 'సనాతన మతం', 'సనాతన వాది', 'సనాతన కాలం' అనే పదాలను సాధారణంగా 'ప్రాచీన', 'పూర్వకాలం' అనే అర్థంలో ప్రజలు

## 2025

| కపిల (జనవరి) | | | | | | కణాద (ఫిబ్రవరి) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8 | 15 | 22 | 29 | బుధ | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | గురు | | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | శుక్ర | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | శని | 1 | 8 | 15 | 22 | |
| 5 | 12 | 19 | 26 | | ఆది | 2 | 9 | 16 | 23 | |
| 6 | 13 | 20 | 27 | | సోమ | 3 | 10 | 17 | 24 | |
| 7 | 14 | 21 | 28 | | మంగళ | 4 | 11 | 18 | 25 | |

3. చెరబండరాజు జయంతి (1939)
సావిత్రిబాయి పూలే జయంతి (1831)
ఉపాధ్యాయ దినోత్సవం
8. గెలిలియో వర్ధంతి (1642)
10. ఫ్రాన్సిస్కో ఫెర్రర్ గార్డియా జననం
15. త్రిపురనేని రామస్వామి జననం (1887)
16. త్రిపురనేని రామస్వామి మరణం (1943)
19. కపిల జయంతి
21. లెనిన్ మరణం (1924)
21. రావిపూడి వెంకటాద్రి వర్ధంతి
26. భారతదేశపు అధికారపు మార్పిడి చట్టబద్ధం చేయబడ్డరోజు
26. ఎం.ఎన్. రాయ్ వర్ధంతి (1954)
29. థామస్ పేన్ జన్మదినం
29. జోసెఫ్ సైమ్స్ జననం
30. గాంధీ హత్య (1948)
30. చార్లెస్ బ్రాడ్లా మరణం (1891)

2. బెర్ట్రాండ్ రస్సెల్ మరణం (1970)
ప్రపంచశాంతి దినోత్సవం
8, 9. **33వ నాస్తికమేళా**
9. రావిపూడి వెంకటాద్రి జయంతి
11. థామస్ ఆల్వా ఎడిసన్ జయంతి
12. ఛార్లెస్ డార్విన్ జననం (1809)
15. గెలిలియో జయంతి (1564)
17. బ్రూనో మరణం (1600)
19. కోపర్నికస్ జయంతి
20. కణాద జయంతి
గోవింద పన్సారే హత్య (2016)
21. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
24. జాన్ గూటెన్ బర్గ్ జయంతి
27. చంద్రశేఖర్ ఆజాద్ వీరమరణం (1931)
28. జాతీయ సైన్స్ దినోత్సవం

వాడుతుంటారు. కాని నిజానికి 'సనాతన' అంటే 'మార్పులేనిది', 'శాశ్వతమైనది' 'ఎల్లప్పుడూ వుండేది' అని అర్థం. కదలిక లేని నిశ్చలస్థితిలో వుండటం. సముద్ర తరంగాలు ప్రారంభమయ్యే చోటుకు ఆవల నీరు ఎంత స్థిరంగా వుంటుందో అంత స్థిరంగా వుండటం అని చెప్పవచ్చు. సారంలో ఎటువంటి మార్పును అంగీకరించకపోవడాన్ని 'సనాతనధర్మం' అనవచ్చు.

మార్పు అనేది సహజం. వ్యక్తిగాని, సమాజంగాని నిరంతరం మార్పుకు లోనవుతుంటారు. మార్పులేని వ్యక్తినిగాని సమాజాన్ని గానీ ఊహించలేం. మార్పు లేకపోతే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లుంటుంది. ప్రవహించకుండా నీరు ఒకే చోట స్థిరంగా వుంటే అవి కుళ్ళిపోతాయి. పదార్థం కూడా నిత్యం చలనంలో వుంటుంది. దానిలోని అణువులు సదా చలనంలో వుండటం వల్లనే పదార్థం సజీవంగా వుంటుంది. అంటే మార్పు, చలనం లేనిది ఈ ప్రకృతిలో ఏదీలేదు.

ఏకకణజీవి నుండి నిరంతర మార్పులతో పరిణామం చెంది మానవులు రూపొందారు. మార్పు లేకపోతే జీవపరిణామమేలేదు. భగభగమండుతున్న గోళం అలాగే వుండేది. ఈనాటి సమాజం వుండేది కాదు. కనుక దేనినైనా 'మార్పులేనిది', 'శాశ్వతమైనది' అనడం అర్థరహితం. సామాజిక వ్యవస్థలు ఎలా బానిస సమాజం నుండి సామ్యవాద సమాజం వరకు మారుతూ వచ్చాయో కారల్‌మార్క్స్ విశదీకరించాడు. ఏ భావజాలము అనాదిగా లేదు. శాశ్వతం కాదు. ప్రతిదీ మారుతుంది. ప్రకృతి మారుతుంది. సమాజం మారుతుంది. మార్పును స్వీకరించకపోవడం చారిత్రక తప్పు అవుతుంది. న్యాయం, ధర్మం, పాపం, పుణ్యం కాలానుగుణంగా, సామాజిక ఆర్థిక పరిస్థితులను బట్టి మనం సృష్టించుకున్నవే. మత ధర్మమే కాదు, మతాల పుట్టుక, పెరుగుదల కూడా సామాజిక, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి వుంటుంది.

ఇవన్నీ ఎందుకు? వ్యక్తిగతంగా ఎవరికివారు తమ జీవితాన్ని బాల్యం నుండి పరిశీలించుకుంటే తమ భావాలలో, ఆలోచనా విధానంలో, విలువలలో వచ్చే మార్పులను తెలుసుకోవచ్చు. సామాజిక మార్పులతో మారే విలువలు కూడా వుంటాయి. అంతేకాని 'మారనిది', 'శాశ్వతమైనది' అనడం అశాస్త్రీయం. అయితే సార్వజనీనమైన, సార్వకాలికమైన విలువలు కొన్ని వుంటాయి. అవి అన్ని కాలాలకు, అన్ని ప్రాంతాలకు వర్తించేవిగా వుంటాయి.

హిందూ మతాన్ని, కులాన్ని విడదీసి చూడలేము. ఒకటి లేకుండా మరొకటి లేదు. మనుస్మృతి కులం పునాదిని పటిష్టం చేసింది. సనాతన ధర్మం అంటే మను ధర్మమే. ఈ 'సనాతన' అనే పదం 'మనుస్మృతి'లోని నాల్గవ అధ్యాయంలోని 'సత్యం బ్రూయాత్..' అనే 138 (131) శ్లోకంలో వాడారు." ఉన్నది వున్నట్లు చెప్పడం సత్యం. ఎదుటివారి మనసు నొప్పించకుండా చెప్పడం ప్రియం. సత్యమే అయినా అప్రియంగా చెప్పరాదు. ఇదే 'సనాతన ధర్మం' అని ఆ శ్లోకం అర్థం. 8,9 శతాబ్దాల నాటి 'శివపురాణం'లో మూడుచోట్ల, 'సనాతన' పదం ప్రస్తావించారు. 9,10 శతాబ్దాలలో 'భాగవత పురాణం'లో రెండు చోట్ల వాడారు.

19వ శతాబ్దంలో హిందూమతంలోని అనుచితమైన వాటిని వ్యతిరేకిస్తూ దయానంద సరస్వతి, జ్యోతిరావుపూలే, రాజారామమోహనరాయ్, వివేకానంద, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, రామకృష్ణ మిషన్, పండిత రమాబాయి లాంటి వారు సంస్కరణలు చేపట్టగా, ఇవి నచ్చక 1820లో పండిత శ్రద్ధా రామ్‌శర్మ 'సనాతన' పదాన్ని ప్రచారంలో పెట్టారు. 1916లో బెనారస్‌లోని సెంట్రల్ హిందూ కాలేజి, బోర్డు ఆఫ్ ట్రస్టీస్ వారు ఇంగ్లీషులో దాదాపు 200 పైగా పేజీల పుస్తకాన్ని 'సనాతన ధర్మం'-ప్రాథమికస్థాయి వాచకను ప్రచురించారు. 'హిందూమతం-దాని నైతికత'ను తెలియచేసే వాచకంగా వర్ణించారు.

మూడు భాగాలుగా విభజించిన ఈ పుస్తకంలోని మొదటిభాగంలో నాలుగు వేదాలు (శ్రుతులు), వాటి ఆధారంగా రాసిన నాలుగు స్మృతులు - మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి, శంఖ లిఖిత స్మృతి, పరాశరస్మృతి, పురాణాలు, రామాయణ, మహాభారత ఇతిహాసాల గురించీ, పరమాత్మ, నిరాకారుడు,

## 2025

| భగత్‌సింగ్ (మార్చి) | | | | | | కోవూరు (ఏప్రిల్) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 5 | 12 | 19 | 26 | బుధ | 30 | 2 | 9 | 16 | 23 |
| | 6 | 13 | 20 | 27 | గురు | | 3 | 10 | 17 | 24 |
| | 7 | 14 | 21 | 28 | శుక్ర | | 4 | 11 | 18 | 25 |
| 1 | 8 | 15 | 22 | 29 | శని | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | ఆది | | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | సోమ | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | మంగళ | 1 | 8 | 15 | 22 | 29 |

3. అలెగ్జాండర్ గ్రహంబెల్ జయంతి (1847)
5. స్టాలిన్ వర్ధంతి, (1953)
8. అంతర్జాతీయ మహిళా దినోత్సవం (1910)
10. సావిత్రీభాయి పూలే వర్ధంతి (1897)
14. కారల్ మార్క్స్ మరణం (1883)
18. కమ్యూనిస్టు ప్రణాళిక ప్రకటన
18. ప్యారిస్ కమ్యూన్ ఏర్పాటు
20. న్యూటన్ వర్ధంతి
23. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల ఉరి (దీక్షాదినం) (1931)
25. వేమన జయంతి
28. మాక్సిం గోర్కీ జననం (1868)
30. ఉగాది

6. జేమ్స్ వాట్ జయంతి
10. ఎ.టి. కోవూర్ జననం (1898)
11. జ్యోతిరావు పూలె జననం (1827)
12. అంతరిక్షంలో మానవ ప్రవేశం (యూరి గగారిన్)
14. జలియన్ వాలాబాగ్ దురంతం (1919)
14. అంబేద్కర్ జయంతి (1891)
16. వీరేశలింగం జననం (1848)
18. చార్వాక రామకృష్ణ వర్ధంతి (2007) ఐన్‌స్టీన్ వర్ధంతి (1955)
19. చార్లెస్ డార్విన్ వర్ధంతి (1882)
22. లెనిన్ జయంతి (1870)
30. శ్రీ శ్రీ జయంతి (1910)





నిర్గుణుడైన బ్రహ్మం గురించీ, దశావతారాల గురించి, పూర్వజన్మ, పునర్జన్మల గురించీ, 14 లోకాల గురించీ వివరించారు. రెండవ భాగంలో గౌతమ ధర్మసూత్రాల ప్రకారం పేర్కొన్న 40 సంస్కారాలతో మిగిలిన షోడశ (16) కర్మల గురించీ, శ్రాద్ధం, శేచం, పంచ ఋణాలు, ఆరాధన, నాలుగు ఆశ్రమాలు, నాలుగు వర్ణాల గురించీ విశ్లేషణ వుంది. మూడవ భాగంలో నైతిక జీవనం, మంచి ప్రవర్తన మొదలైన సార్వజనీన విలువల ఆవశ్యకతను తెలియచేశారు.

'సనాతనధర్మం' బలపరుస్తున్న పై గ్రంథాలలో వున్న అశాస్త్రీయ విషయాలను, అసంబద్ధాలను, ఆధునిక కాలానికి పొసగని అంశాలను పరిశీలించి పవన్‌కళ్యాణ్ కోరుతున్న 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు' అవసరమో కాదో చర్చిద్దాం. మొదట మనుస్మృతి సమాజంలో స్త్రీల స్థానంపట్ల చెప్పిన విషయం మనందరకూ తెలుసు. అన్ని దశలలోనూ, స్త్రీ పురుషుని సంరక్షణలో వుండాలి. బాలికలకు 8 ఏళ్ళకే పెళ్ళి చేయాలి. వితంతువులు పునర్వివాహం చేసుకోరాదు. స్త్రీకి ఆస్తిహక్కులేదు. ఆడ శిశువులను చంపివేయాలి. భర్త చనిపోతే భార్య సహగమనం చేయాలి, మొదలైనవెన్నో!

సనాతన (శాశ్వతమైన, ఎన్నడూ మారని) ధర్మం ప్రకారం స్త్రీల గురించి ఆనాటి సామాజిక పరిస్థితులలో నిర్ణయించిన విధి నిషేధాలు ఈనాటికీ అలాగే కొనసాగాలి, ఏవీ మారకూడదని ఈ సనాతనవాదులు అంటారా? బ్రిటీష్ ప్రభుత్వకాలంలో 1870లో, 1904లో ఆడ శిశువులను చంపడాన్ని నిషేధించారు. 1829లో సతీసహగమన ఆచారానికి వ్యతిరేకంగా చట్టం చేశారు.

1856లో వితంతు పునర్వివాహం చట్టం చేశారు. 1891లో 12 ఏళ్ళలోపు బాలికల వివాహాలపై నిషేధం విధించారు. 1929లో బాలికల వివాహ వయసు 14 ఏళ్ళకు పెంచారు. 1947 తర్వాత రాజ్యాంగం ప్రకారం స్త్రీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో 14వ ఆర్టికల్ ప్రకారం సమానహక్కులు లభించాయి. స్త్రీలకు సంబంధించి, వారి అభ్యున్నతిని కోరుతూ 10కి పైగా చట్టాలు చేశారు. వీటి మంచి ఫలితాలను 'సనాతనవాదుల' ఇళ్ళలోని స్త్రీలు కూడా ఆనందిస్తున్నారు. కనుక 'సనాతన'వాదం ఆధునిక యుగంలో నప్పదు.

ఇక 'మనుస్మృతి' (మనుధర్మశాస్త్రం) ని తీసుకుంటే దానిలో చెప్పిన వర్ణవ్యవస్థకు చెందిన అంశాలను పలువురు సంఘ సంస్కర్తలు - ప్రత్యేకంగా బి.ఆర్. అంబేద్కర్ చీల్చిచెండాడిన వైనం అందరికీ తెలుసు. ఆ పుస్తకాన్ని బహిరంగంగా తగులబెట్టే కార్యక్రమం చేపట్టి, ప్రజలందరికీ దానిలో వున్న కొన్ని అశాస్త్రీయమైన, అసంబద్ధమైన, అమానవీయమైన విషయాలను తెలుసుకునేట్లు చేశాడు. మొదటి మూడు వర్ణాల వారికీ, శూద్రులైన నాల్గవవర్ణం వారు సేవలు చేయాలనీ, ఉత్పత్తికి సంబంధించిన శ్రమనంతా వీరే చేయాలనీ చెప్పిన అధర్మశాస్త్రం ఇది. పైపెచ్చు ఇది స్త్రీలందరినీ శూద్రులతో సమానం చేసింది. వారికి ఎటువంటి హక్కులులేవు. మగవారికి బానిసలుగా సేవలు చేయడంతప్ప సామాజిక విషయాలలో వారి పాత్ర శూన్యం. అక్కడక్కడ అసాధారణ ప్రతిభతో పురుషుల నెదిరించి బయటకు వచ్చిన గార్గి, మైత్రేయి, మండోదరి, తారా గురించి చెప్పి "చూశారా! ప్రాచీన కాలంలో స్త్రీలు ఎంత పురోగతి సాధించారో?" అని చెప్పి ఈ మనుధర్మశాస్త్ర సమర్థకులు వాదిస్తుంటారు.

ఈ అసమానతలను తొలగించడానికి శూద్రులకు ఆస్తిహక్కు కల్పిస్తూ 1795లో ఒక చట్టాన్నీ, 1817లో నేరం చేసినవారికి శిక్ష విధించే సందర్భంగా వర్ణ వివక్ష చూపకుండా మరొక చట్టాన్నీ, 1813లో శూద్రులూ చదువుకోవచ్చనే ఇంకో చట్టాన్నీ, 1819లో శూద్రవధువు మొదటి మూడు రాత్రులు బ్రాహ్మణుడితో కలవడం అనే ఆచారాన్ని నిషేధిస్తూ ఇంకొక చట్టాన్నీ, 1831లో ప్రభుత్వ కార్యాలయాల్లో మత, కుల వివక్షను నిషేధిస్తూ మరో చట్టాన్నీ, 1835లో శూద్ర అధికారులు కూడా కుర్చీలలో కూర్చోవచ్చని - ఇలా - అనేక రకాలైన చట్టాలు తెచ్చి మనుస్మృతి నిర్దేశించిన అసమానతలపై ఆధునికులు ధ్వజమెత్తారు. ఇంక ఈ సనాతన ధర్మం ఎలా శాశ్వతం? ఎలా మార్పులకు అతీతం? ఇటువంటి ధర్మాన్ని రక్షించేందుకు ఈ ఆధునిక కాలంలో ఒక బోర్డును ఏర్పరిస్తే, ఆ పాత సూత్రాలను సమాజంలో ఈ బోర్డు పునరావిష్కరణ చేస్తుందా? కాషాయ వస్త్రాలు ధరించి, సనాతన ధర్మం అని గొంతులు చించుకునే వారందరూ కళ్ళు తెరచి వాస్తవాలు అర్థం చేసుకొని ఆ

## 2025

| బుద్ధ (మే) | | | | | | అసిత కేశ (జూన్) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 7 | 14 | 21 | 28 | బుధ | | 4 | 11 | 18 | 25 |
| 1 | 8 | 15 | 22 | 29 | గురు | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | శుక్ర | | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | శని | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | ఆది | 1 | 8 | 15 | 22 | 29 |
| 5 | 12 | 19 | 26 | | సోమ | 2 | 9 | 16 | 23 | 30 |
| 6 | 13 | 20 | 27 | | మంగళ | 3 | 10 | 17 | 24 | |

1. కార్మిక హక్కుల దినోత్సవం (1886)
5. ఫ్రెంచి విప్లవం
5. చైనా విప్లవ ప్రభుత్వ స్థాపన
5. కారల్ మార్క్స్ జననం (1818)
7. అల్లూరి సీతారామరాజు కాల్చివేత (1924)
8. తాపీ ధర్మారావు వర్ధంతి
10. భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం (1857)
18. బెర్ట్రాండు రస్సెల్ జననం (1872)
24. కోపర్నికస్ మరణం
28. పారిస్ కమ్యూన్ పతనం. (1871)

2. ఆంధ్రప్రదేశ్ / తెలంగాణా విభజన (2014)
మార్కోని రేడియో కనుగొన్న రోజు
3. ఇండియా విభజన ప్రకటన
8. థామస్ పేన్ మరణం
15. శ్రీశ్రీ వర్ధంతి (1983)
18. మాక్సిం గోర్కి వర్ధంతి (1936)
22. అసితకేశ కంబళ్ జయంతి.

సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు వంటివి !

# చార్వాక కేలండర్



చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 503. ✆ 9290619550

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !



'సనాతన' పదం వాడటంలోని అనౌచిత్యాన్ని అర్థం చేసుకోవాలి. ఇప్పుడు మనం పాటించాల్సినది ప్రజాస్వామిక రాజ్యాంగధర్మం. సమానతాధర్మం! సనాతన ధర్మంకాదు.

ఈ సనాతన ధర్మం ప్రవచించే దేవాలయాల్లోని దేవదాసీ వ్యవస్థ రద్దుపై 1947 అక్టోబరులో మద్రాసు శాసనసభలో జరిగిన ఒక ఆసక్తికరమైన చర్చను పాఠకుల దృష్టికి తీసుకువస్తున్నా. కొంతమంది శూద్ర స్త్రీలను దేవునికి సేవలు చేసేవారిగా కేటాయించి, వారిని అగ్రవర్ణాలవారు వేశ్యలుగా వాడుకునే 'ధర్మం' కొన్ని వేల ఏళ్ళపాటు దేశంలో కొనసాగింది. ఇదే జోగిని, మాతంగి, బసివి రూపాలుగా తర్వాత పరిణామం చెందింది. ఈ దేవదాసీ వ్యవస్థను నిర్మూలించే చట్టం చేయాలని మద్రాసు అసెంబ్లీలో ఓ.పి.రామస్వామి రెడ్డియార్, డా.ముత్తులక్ష్మీరెడ్డి ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. "ఇది సనాతన ధర్మానికి విరుద్ధం. హిందూ మతానికి వ్యతిరేకం"అంటూ బ్రాహ్మణులైన సత్యమూర్తి అయ్యర్, గోవిందరాఘవ అయ్యర్, శ్రీనివాస అయ్యర్, శేషగిరి అయ్యర్ అభ్యంతరం లేవనెత్తారు. "దేవదాసీలు దేవాలయంలో ధర్మశాస్త్ర ప్రకారం ఏర్పాటు చేయబడ్డ పరిచారికలు. వారు దైవ సేవకులు. వారికి దేవుడి ఆశీస్సులు, స్వర్గభోగాలు లభిస్తాయి" అని వాదించారు.

డా. ముత్తులక్ష్మీరెడ్డి తల్లి ఒక దేవదాసి. ఆమె డా. సుందరరామిరెడ్డి భార్య. పెరియార్ చేసిన సంఘసంస్కరణ ఉద్యమ ప్రభావంతో ఆమె డాక్టర్ అయ్యారు. ఆమె అడయార్‌లో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించారు. అసెంబ్లీలో చర్చపై పెరియార్‌ను సంప్రదించి, ఆ తర్వాత రోజు జరిగిన చర్చలో పాల్గొంటూ ఆమె ఇలా చెప్పారు. "అయ్యర్‌గారు చెప్పిన శాస్త్ర విషయాలతో ఏకీభవిస్తున్నాను. అయితే కొన్ని వందల సంవత్సరాల తరబడి మేము చేసిన సేవలకు దేవుడి నుంచి దక్కిన శుభాశీస్సులు మాకు చాలు. దేవదాసీ వ్యవస్థ సనాతన ధర్మం అని నమ్మే మీరు మీ బ్రాహ్మణ మహిళలను దేవదాసీలుగా మార్చి ఇకముందు దేవుని శుభాశీస్సులు పొందాలని కోరుతున్నా" అన్నారు.

ఇక దీనికి సమాధానం లేదు. దేవదాసీ నిర్మూలన చట్టం ఆమోదం పొందింది. దీనితో ఆంధ్రలోని మాతంగి, జోగిని, మలబార్ ప్రాంతంలోని నంగా వ్యవస్థ, కన్నడ ప్రాంతంలోని బసివి ఆచారం రద్దు అయ్యాయి. తంజావూరు దేవాలయంలో రాజరాజచోళుని కాలంలో 400 మంది పైగా దేవదాసీలున్నారని చరిత్ర చెబుతోంది.

సనాతనధర్మం, దేవుడి దశావతారాల భావనను ప్రచారం చేస్తుంది. 'దేవుడే ఒక అవతారంగా ఆవిర్భవించి తప్పు త్రోవబట్టిన సమాజాన్ని సంస్కరిస్తాడనీ', మానవ ప్రయత్నాన్ని తక్కువ చేసే భావన ఇది. దీనిని జీర్ణించుకున్న ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి తామే నడుము కట్టాలనే స్పృహకోల్పోయి ఎవరో వచ్చి రక్షిస్తారనే, రక్షించాలనే నిష్క్రియాపరులై పోతున్నారు. శ్రీశ్రీ అందుకే 'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా!' అని హెచ్చరించాడు.

మన భూలోకంపైన ఏడు, క్రింద ఏడు మొత్తం 14 లోకాలున్నాయన్న నమ్మకం సనాతన ధర్మానిది. పైన వున్న లోకాల్లో అత్యంత ఉన్నతమైనది సత్యలోకం. అదే స్వర్గం. కిందవున్న లోకాల్లో అతి క్రింద వున్నది పాతాళలోకం. భూలోకంలో వున్న మానవులు తాము చేసే మంచి, చెడ్డ పనులకు ఫలితంగా ఈ లోకాలకు చేరతారనేది ఒక మూఢనమ్మకం. ఈ సనాతన ధర్మమే ప్రవచించే కర్మ సిద్ధాంతం ప్రకారం, చెడ్డ పనులు చేసేవారు పాతాళంలోకి, మంచి పనులు చేసేవారు స్వర్గంలోకి చనిపోయిన తర్వాత వెళ్తారు అని అశాస్త్రీయ ప్రచారం చేస్తోంది. వారు వారు చేసే కర్మల బట్టి మరు జన్మలో పుడతారు అంటోంది. అలా పునర్జన్మ, పూర్వజన్మ సిద్ధాంతం ద్వారా జీవి (జీవాత్మ)కు చావులేదనీ, మనిషి జీర్ణవస్త్రాలను వదలి నూతన వస్త్రాలను ధరించినట్లే, జీవాత్మ జీర్ణమైన శరీరాన్ని వదలి, నూతన శరీరంలోకి ప్రవేశిస్తుందని, ఒక్కోసారి అదీ చేయకుండా పరమాత్మలో లీనమైపోతుందనీ ఒక కట్టుకథను ప్రచారం చేశారు.

కనుక ప్రేతలోకం దాటి ఉన్నతలోకంలోకి ఈ జీవాత్మ వెళ్ళాలంటే శ్రాద్ధకర్మలు చేయాలని మన 'సనాతన' ధర్మం నిర్దేశిస్తోంది. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేవరకు ఈ కర్మలు చేయాలని మొదట నిర్దేశించిన 40 కర్మలలో నేడు మిగిలినవి షోడశకర్మలు అంటే పదహారు మాత్రమే. చూడండి 'శాశ్వతమైన' 'ఎప్పటికీమారని' సనాతనధర్మం ఎలా మారుతూ వస్తోందో!

## 2025

| గోశాలి (జులై) | | | | | | వేమన (ఆగస్టు) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 30 | 2 | 9 | 16 | 23 | బుధ | | 6 | 13 | 20 | 27 |
| 31 | 3 | 10 | 17 | 24 | గురు | | 7 | 14 | 21 | 28 |
| | 4 | 11 | 18 | 25 | శుక్ర | 1 | 8 | 15 | 22 | 29 |
| | 5 | 12 | 19 | 26 | శని | 2 | 9 | 16 | 23 | 30 |
| | 6 | 13 | 20 | 27 | ఆది | 3 | 10 | 17 | 24 | 31 |
| | 7 | 14 | 21 | 28 | సోమ | 4 | 11 | 18 | 25 | |
| 1 | 8 | 15 | 22 | 29 | మంగళ | 5 | 12 | 19 | 26 | |

1. చార్వాక రామకృష్ణ జయంతి (1940)
4. అమెరికా స్వాతంత్ర్య దినం
   మేరీ క్యూరీ వర్ధంతి
   అల్లూరి సీతారామరాజు జయంతి
9. మక్ఖలి గోశాలి జయంతి
14. ఫ్రెంచి విప్లవ దినం
20. రాబర్ట్ గ్రీన్ ఇంగర్ సాల్ మరణం
21. చంద్రుడిపై మొదటి మానవుడి ప్రవేశం
24. గుర్రం జాషువా మరణం (1971)
25. చార్వాక అయ్యన్న వర్ధంతి
26. గోరా మరణం (1975)
26. ఫ్రాన్సిస్కో ఫెర్రర్ గార్డియా మరణం
28. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం (1914)

2. గ్రహంబెల్ మరణం
5. ఏంగిల్స్ మరణం (1895)
6. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జననం
6. హిరోషిమాపై అటంబాంబు ప్రయోగం (1945)
9. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభం
9. నాగసాకిపై అటంబాంబు ప్రయోగం (1945)
12. ఇంగర్‌సాల్ జననం
15. భారతదేశపు అధికారపు మార్పిడి
20. డా॥ నరేంద్ర దభోల్కర్ హత్య (2013)
23. సుభాష్‌చంద్ర బోస్ జననం
28. వేమన జయంతి
30. కల్బుర్గి హత్య

ఈ కర్మలలో ఆఖరిది 'అంత్యేష్టి' అంటే మనిషి చనిపోయిన తర్వాత చేసే కర్మకాండ. దీనినే శ్రాద్ధకర్మ అంటారు. దీని తతంగంలో బ్రాహ్మణుడికి ఎన్నో దానాలు చేయాలి. చీము, నెత్తురుతో ప్రవహించే వైతరణి నదిని జీవాత్మదాటి ఉన్నత లోకాలలోకి వెళ్ళాలంటే ఇక్కడ కర్మకాండ చేసే పురోహితునికీ ఎన్నో దానాలు చేయాలి. జీవాత్మ తన ప్రయాణంలో కాళ్ళు కాలకుండా, ముళ్ళు గుచ్చుకోకుండా వుండటానికి చెప్పులు, ఎండకు, వానకు రక్షణగా గొడుగు, దారిలో విశ్రాంతి తీసుకోడానికి మంచం, వైతరణి నదిని దాటడానికి సహాయంగా ఒక ఆవు (ఆ ఆవు తోకపట్టుకుని దాటుతుంది జీవాత్మ) ఇలా సవాలక్ష దానాలు ఇవ్వాలని సనాతనధర్మం చెబుతోంది. కాని ఇప్పుడు ఇవన్నీ తూతూ మంత్రంగా చేస్తున్నామంటే సనాతనాన్ని వర్జించి ఆధునికాన్ని అవలంబిస్తున్నట్లే కదా!

మరో విషయం. ఉపనయనం చేయడం బ్రాహ్మణులలో ఒక ఆచారం. ఆ సందర్భంగా పూర్వకాలంలో "పరమపవిత్రమైన" ఒక రహస్య మంత్రం – అదే గాయత్రీ మంత్రాన్ని వడుగు సమయంలో ఆ వటువు చెవిలో చెబుతారు. దీనిని శూద్రులు వినగూడదు. ఎన్నో శతాబ్దాల పాటు బ్రాహ్మణులకే పరిమితమైన ఈ రహస్యమంత్రం ఈనాడు బట్టబయలై మైకుల ద్వారా మన చెవులను బద్దలు గొడుతోంది. సనాతనధర్మం అంటే 'ఎప్పుడూ ఒకేరకంగా వుండేది – మార్పుకు లోనుకానిది' అని అనేవారు ఈ గాయత్రీ మంత్రం బహిరంగం కావడం గురించి ఏం చెబుతారు?

మనిషి తల్లి గర్భంలో పిండంగా ప్రాణం పోసుకున్న సమయం నుంచీ, మరణించేవరకూ ప్రతి ముఖ్యదశలోనూ పురోహితుని ప్రమేయం వుండేట్లు చేసి వారికి జీవనాధారం కల్పించింది సనాతనం. అంతేగాని ఈ షోడశకర్మలలో పవిత్రత ఏమీలేదు. వాటిని 'ధర్మం' నిర్దేశించిన ప్రకారం చేయకపోతే ఏమీకాదు. ఈనాడు పలువురు మరణానంతరం తమ దేహాలను ఖననంగానీ, దహనంగానీ చేయకుండా వైద్య విద్యార్థుల విద్యకు ఉపయోగించే విధంగా వైద్య కళాశాలలకు దానం చేస్తున్నారు.

జీవాత్మ తన పూర్వజన్మకర్మల ఆధారంగా పునర్జన్మ పొందుతున్న సిద్ధాంతం ఎక్కడా ఋజువు కాలేదు. పూర్వజన్మకు సంబంధించి కొన్ని కథనాలు అడపాదడపా వస్తుంటాయి. కాని అవన్నీ అవాస్తవాలే.

ఈ పూర్వజన్మ, పునర్జన్మ సిద్ధాంతం రెండువైపులా పదునువున్న కత్తి. 'నేనెందుకు పేదవానిగా వున్నాను" అని అడిగితే "పూర్వజన్మలో పాపాలు చేసి వుంటావు, కనుక ఈ జన్మలో కష్టాలు అనుభవిస్తున్నావు" అని సమాధానం ఇచ్చి, 'ఈ జన్మలో మంచి పనులు చేస్తే వచ్చే జన్మలో సుఖాలు అనుభవిస్తావు" అని హామీ ఇస్తారు. ఈ సిద్ధాంతంతో ప్రజలు తమ సమస్యలకు వాస్తవంగా కారణమైన , సామాజిక పీడన గురించి అర్థం చేసుకోకుండా చేసి, సంఘటితపడి ఈ వ్యవస్థకు ఎదురు తిరగకుండా నిష్క్రియాపరులను, నిశ్చేతనులను చేస్తోంది 'సనాతనం'. ఎదురు తిరిగిన దేశాలలో ప్రజలు సమానత సాధించి ఈ జన్మలోనే తమ సమస్యలను పరిష్కరించుకున్న ఉదాహరణలు మన కళ్ళ ముందే వున్నాయి. 'నీ ప్రస్తుత స్థితి నీ పూర్వజన్మ ఫలితం' అనే కర్మసిద్ధాంతాన్ని మన రాజ్యాంగం అంగీకరించడం లేదు. వేలాది సంవత్సరాలుగా సామాజికంగా అణచిపెట్టబడిన బడుగు వర్గాల సామాజిక ప్రయోజనాలను రాజ్యం కాపాడాలి అంటూ వారికి కొన్ని ప్రత్యేక రాయితీలు రాజ్యాంగం కల్పించింది. ఇది రాజ్యాంగధర్మం. రాజ్యాంగంపై ప్రమాణం చేసి ముఖ్యమంత్రులుగా, ఉపముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, శాసనసభ్యులుగా అధికారం చెలాయిస్తున్న వారు పాటించాల్సింది రాజ్యాంగధర్మమా? అసమానతలను, అశాస్త్రీయ అంశాలను ప్రోత్సహించే సనాతన ధర్మమా? వారికి సనాతన ధర్మమే ముఖ్యమనుకుంటే రాజ్యాంగం ఇచ్చిన పదవులు వదులుకొని, కాషాయ వస్త్రాలు ధరించి 'సనాతన ధర్మ పరిరక్షణ' కోసం పీఠాలు స్థాపించి కృషి చేసుకోవచ్చు.

రాజ్యాంగం అనేది సనాతనధర్మంలాగా శిలా సదృశం కాదు. 1950 నుండి 2024 సెప్టెంబరు వరకు సామాజిక, ఆర్థిక, నైతికపరమైన అవసరాల రీత్యా రాజ్యాంగానికి 106 సవరణలు చేసుకున్నాం. సెప్టెంబరు 2023లో చేసిన 106వ సవరణ ప్రకారం మహిళలకు లోకసభలోనూ, రాష్ట్ర శాసనసభల్లోనూ మూడవ వంతు రిజర్వేషన్లు లభించాయి.

## పెరియార్ (సెప్టెంబర్) — 2025 — పాయసి (అక్టోబర్)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 3 | 10 | 17 | 24 | బుధ | 1 | 8 | 15 | 22 | 29 |
| | 4 | 11 | 18 | 25 | గురు | 2 | 9 | 16 | 23 | 30 |
| | 5 | 12 | 19 | 26 | శుక్ర | 3 | 10 | 17 | 24 | 31 |
| | 6 | 13 | 20 | 27 | శని | 4 | 11 | 18 | 25 | |
| | 7 | 14 | 21 | 28 | ఆది | 5 | 12 | 19 | 26 | |
| 1 | 8 | 15 | 22 | 29 | సోమ | 6 | 13 | 20 | 27 | |
| 2 | 9 | 16 | 23 | 30 | మంగళ | 7 | 14 | 21 | 28 | |

1. అజాద్ హిందూఫౌజ్ స్థాపన
3. రెండో ప్రపంచయుద్ధం ప్రారంభం
3. వెస్టర్ మార్క్ జననం
3. జాతీయ పౌరహక్కుల దినం
5. ఫ్రాన్సిస్ రైట్ జననం,
9. మావో సె టుంగ్ మరణం (1976)
10. చిట్యాల ఐలమ్మ మరణం (1985)
17. ఇ.వి. పెరియార్ జననం (1879)
18. కోవూరు మరణం (1978)
19. తాపీ ధర్మారావు జయంతి
25. లూషన్ జననం
26. చార్లెస్ బ్రాడ్లా జననం (1833)
28. భగత్‌సింగ్ జననం (1907)
28. మొదటి అంతర్జాతీయ సంస్థ స్థాపన
28. గుర్రం జాషువా జయంతి (1895)

1. చైనా రిపబ్లిక్ దినోత్సవం (1949)
11. పాయసి జయంతి
18. థామస్ ఆల్వా ఎడిసన్ మరణం (1931)
19. లూషన్ మరణం (1936)
22. కొమరంభీం జయంతి
24. ఐక్యరాజ్యసమితి అవతరణ (1945)
31. పూర్ణకాశ్యప జయంతి

సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు వంటివి !

# చార్వాక కేలండర్



చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 503. ✆ 9290619550

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !



రాజ్యాంగం విద్యార్హతనుబట్టి వృత్తులను చేసుకోవడం ప్రోత్సహిస్తోంది. కాని సనాతనధర్మం వర్ణాన్నిబట్టి కులవృత్తులు చేసుకొమ్మంటోంది. అంటే పుట్టుకతో వచ్చిన కులం ఏ వృత్తిలో వుందో ఆ వృత్తిలోనే తరతరాలుగా మ్రగ్గిపోవాలి. అందుకే శూద్రులకు చదువు నిషేధించారు. వేదాలు వింటే ఆ శూద్రుల చెవుల్లో సీసం కరిగించి పోసే శిక్ష విధించారు. సనాతన ధర్మాన్ని ఈ కాలంలో పాటిస్తే ? రాజ్యాన్ని కాపాడవలసిన క్షత్రియుల స్థానంలో వివిధ కులాలకు చెందిన సైనికులు సైన్యంలో వుండకూడదు. మంత్రులుగా వుండాల్సిన బ్రాహ్మణుల స్థానంలో శూద్రకులాలకు చెందిన బి.సిలు ప్రధానమంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా వుండకూడదు. కనుక 'సనాతనధర్మం పరిరక్షణ బోర్డు' వుంటే దాని ఆవశ్యకత గురించి మైకులు బద్దలుకొట్టే వారికే ప్రమాదం.

సనాతనధర్మాన్ని ప్రబోధించే వేదాలను బహుజన దృక్పథంతో పరిశీలిస్తే, ఈనాటి అనేక సామాజిక అవ్యవస్థలకు మూలాలు వాటిలో చూస్తాం. క్లుప్తంగా చెప్పాలంటే, నిచ్చెనమెట్ల కులవ్యవస్థ (వర్ణవ్యవస్థ); యజ్ఞయాగాలు, కర్మకాండలు; స్త్రీలు, శూద్రుల బానిసత్వం మొదలగునవి. ఇవన్నీ పాటించాలా? ఇందుకేనా సనాతన ధర్మం పరిరక్షణ?

ఆర్.ఎస్.ఎస్ అధినేత మోహన్‌భగవత్ 'సనాతనధర్మం' అనేది భారతదేశానికి పర్యాయపదం అంటున్నాడు. శాశ్వతమైనది, ఏనాటికీ మారనిది అని చెప్పే సనాతన ధర్మానికి భారతదేశానికి పర్యాయపదం అంటే ఎలా అంగీకరిస్తాం?

మనం ఈనాడు మనుస్మృతిని ధిక్కరించి, కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహిస్తున్నాం. ఇవి విరివిగా చేస్తే కులం లేని సమాజం భవిష్యత్తులో ఏర్పడుతుంది.

ప్రజలను నిరంతరం ఏదో ఒక ద్వేషపూరిత ఉన్మాద వాతావరణంలో వుంచి వారి మధ్య అనైక్యతలను సృష్టిస్తూ పాలక ప్రభువులు దోపిడీని యధేచ్ఛగా సాగించుకోవటం వలస పాలన కాలం నుండీ జరుగుతున్నదే. వాస్తవాలను దాచి ప్రతిదీ రాజకీయం చేస్తూ ప్రజల మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొడుతూ హిందూత్వ ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకోవాలని భాజపా మత విద్వేషాన్ని సృష్టించటమే రాజకీయంగా నడిపిస్తుంది.

హిందూ విలువలు పేరుతో పరమత ద్వేషాన్ని రగుల్కొల్పుతున్నారు. నేడున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ సంక్షోభ పరిస్థితుల్లో పాలక ప్రభువర్గాన్ని గట్టెక్కించటానికీ, ప్రజలను మూఢత్వంలో నింపుతూ నిస్తేజంగా నిలిపే పనిని సనాతన ధర్మకర్తలమంటూ భుజాలపై ఎత్తుకున్నారు.

ప్రజల పక్షాన ప్రశ్నించిన స్టాన్ స్వామి, జె.ఎన్. సాయిబాబాలను ఏళ్ళ తరబడి నిర్భందించి శిక్షించిందీ, నరేంద్ర ధబోల్కర్, గౌరీలంకేష్ హత్య చేసిన నిందితులకు బెయిల్ ఇవ్వడం, బిల్కిస్‌బానో సంఘటనలో దోషులకు బెయిలివ్వటం, విడుదలైన నిందితులను ఊరేగింపులతో, సన్మానాలతో సత్కరించిందీ సనాతనధర్మవాదులే. బాబా వేషంలో వున్న నేరస్థుడు డేరాబాబాకు అనేకసార్లు బెయిలిచ్చిందీ సనాతన ధర్మకర్తలే. నేరాలూ ఘోరాలూ చేస్తున్నదీ అఘోరాల సంస్కృతిని వ్యాప్తి చేస్తున్నదీ సనాతన ధర్మమే. సనాతన ధర్మం ప్రజల ప్రజాస్వామిక విలువలను కాలరాస్తుంది.

దోపిడీ వర్గ సమాజంలో పీడించబడుతూ అణచివేయబడుతూన్న ప్రజానీకం సమానత్వం కోసం, సమసమాజం కోసం పోరాడుతూ, ఆ పోరాటాల క్రమంలో సాధించుకున్న ప్రజాస్వామిక హక్కులను, జీవించే హక్కును కూడా కాలరాస్తూ పాలకులు అనుసరిస్తూన్న సనాతన ధర్మం పేరిట కాలం చెల్లిన ఫ్యూడల్ విలువలను కాపాడుతూ వున్న విధానాల నిజస్వరూపాన్ని ప్రజలకి తెలియచేద్దాం. నిర్భంద చట్టాల పేరుతోనూ, భావజాల పరంగా మతాచారాల పేరుతోనూ ప్రజలపై సాగుతున్న అణచివేతకు, మత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటితపరుద్దాం.

"ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి వున్నాయో తెలుసుకోనంతకాలం ప్రజలు మోసపోతూనే వుంటారు" – లెనిన్

## శంబూక (నవంబర్) 2025 అంబేద్కర్ (డిసెంబర్)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 5 | 12 | 19 | 26 | బుధ | 31 | 3 | 10 | 17 | 24 |
| | 6 | 13 | 20 | 27 | గురు | | 4 | 11 | 18 | 25 |
| | 7 | 14 | 21 | 28 | శుక్ర | | 5 | 12 | 19 | 26 |
| 1 | 8 | 15 | 22 | 29 | శని | | 6 | 13 | 20 | 27 |
| 2 | 9 | 16 | 23 | 30 | ఆది | | 7 | 14 | 21 | 28 |
| 3 | 10 | 17 | 24 | | సోమ | 1 | 8 | 15 | 22 | 29 |
| 4 | 11 | 18 | 25 | | మంగళ | 2 | 9 | 16 | 23 | 30 |

7. రష్యా ప్రజాతంత్ర ప్రభుత్వ అవతరణ (1917)
   మేడమ్ క్యూరీ జయంతి
10. సి.పి. బ్రౌన్ జయంతి
11. మొదటి ప్రపంచ యుద్ధం (1917)
15. గోరా జననం (1902)
20. వెస్టర్ మార్క్ మరణం
24. సైంటిఫిక్ థాట్ డే (ది ఆరిజన్ ఆఫ్ ది స్పిషీస్ పుస్తక ప్రకటన)
28. జ్యోతిరావు పూలే మరణం (1890)
28. ఏంగిల్స్ జననం (1820)

6. డా॥ బి.ఆర్. అంబేద్కర్ మరణం (సమతా దినోత్సవం) (1956)
6. బాబ్రీ మసీదు కూల్చివేత (1992)
9. డా॥ కొట్నీస్ వర్ధంతి
10. ఆల్‌ఫ్రెడ్ నోబుల్ వర్ధంతి
10. అంతర్జాతీయ మానవ హక్కుల దినం (1896)
13. ఫ్రాన్సిస్ రైట్ మరణం (1853)
17. రైట్ సోదరుల మొదటి ఆకాశయానం (1903)
18. సంజయ వేలట్టిపుత్ర జయంతి
20. స్టాలిన్ జయంతి (1879)
24. ఇ.వి. పెరియార్ మరణం (1973)
25. మనుస్మృతి దహన దినోత్సవం
26. మావో సెటుంగ్ జననం (1893)
29. సైమ్స్ మరణం